జగదానంద కారక

రాగం : నాట

తాళం : ఆది

జగ దానంద కారక! జయ జానకీ ప్రాణ నాయక!

గగనాధిప సత్కులజ! రాజ రాజేశ్వర!
సుగుణాకర! సుర సేవ్య! భవ్య దాయక! సదా సకల

అమర తారక నిచయ కుముద హిత
పరిపూర్ణా+అనఘ! సురసురభూ -
జ దధి పయోధి వాస హరణ!
సుందరతర వదన! సుధామయ వ -
చో బృంద గోవింద సానంద! మా -
వరాజ రాప్త! శుభకరానేక

నిగమ నీరజామృతజ పోషక!
అనిమిషవైరి వారిద సమీరణ!
ఖగ తురంగ! సత్కవి హృదాలయా+
అగణిత వానరాధిప! నతాంఘ్రి యుగ!

ఇంద్ర నీలమణి సన్నిభా పఘన!
చంద్ర సూర్య నయనా+అప్రమేయ! వా-
గీంద్ర జనక! సకలేశ! శుభ్ర నా-
గేంద్ర శయన! శమనవైరి సన్నుత!

పాద విజిత మౌని శాప! శవ పరి
పాల! వర మంత్ర గ్రహణ లోల!
పరమ శాంత చిత్త! జనకజాధిప
సరోజ భవ వరదా+అఖిల

సృష్టి స్థిత్యంతకారకా+అమిత!
కామిత ఫలదా+అసమాన గాత్ర! శ-
చీపతి నుతా+అబ్ధి మద హరా+అనురా-
గ రాగ రాజిత కథా సారహిత!

సజ్జన మానసాబ్ధి సుధాకర! కు-
సుమ విమాన సురసా రిపు కరాబ్జ
లాలిత చరణా+అవగుణా+అసురగణ-
మదహరణ! సనాతనా+అజనుత!

కరధృత శరజాలా+అసురమ-
దాపహరణా+అవనీసుర సురావన!
కవీన బిలజమౌని కృత చరిత్ర-
సన్నుత శ్రీ త్యాగరాజనుత!

పురాణ పురుష నృపవరాత్మజా+ఆశ్రిత
పరాధీన! ఖరవిరాధ రావణ-
విరావణా+అనఘ! పరాశర మనో-
హర వికృత! త్యాగరాజ సన్నుత!

ఓంకార పంజర కీర పుర-
హర సరోజ భవ కేశవా+ఆది
రూప! వాసవ రిపు జనకాంతక! క-
లాధర కలాధరాప్త! ఘృణాకర! శ-
రణాగత జనపాలన! సుమనో ర-
మణ! నిర్వికార! నిగమ సారతర!

అగణిత గుణ! కనక చేల!
సాళ విదళనారుణాభ సమాన చరణా+
అపార మహిమా+అద్భుత! సుకవిజన-
హృత్సదన! సురముని గణ విహిత! కల-
శ నీరనిధిజా రమణ! పాప గజ-
నృసిహ్మ! వర త్యాగరాజాది నుత!

దుడుకు గల నన్నే దొర
రాగం : గౌళ
తాళం : ఆది

దుడుకు గల నన్నే దొర కొడుకు బ్రోచురా? యెంతో

కడు దుర్విషయాకృష్టుడై - గడియ గడియకు నిండారు

శ్రీవనితా హృద్కుముదాబ్జా వాఙ్మానస గోచర

సకల భూతములయందు నీవై యుండగ మది లేక బోయిన

చిరుత ప్రాయములనాడె భజనా+
అమృత రసవిహీన కుతర్కుడైన

పర ధనములకొరకు నొరుల మదిని - కరగ-
బలికి కడుపునింప దిరిగినట్టి

తన మదిని భువిని సౌఖ్యపు జీవనమే యనుచు-
సదా దినములు గడిపే (గడిపెడి, or గడిపిన)

తెలియని నటవిట క్షుద్రులు వనితలు స్వవశమౌటకుప-
దేశించి సంతసిల్లి స్వరలయంబు లెరుంగకను
శిలాత్ములై సుభక్తులకు సమానమను

దృష్టికి సారంబగు లలనా సధనార్భకసేనా+అమిత ధనాదులను,
దేవాధి దేవ! నెరనమ్మితిని గాకను పదాబ్జ భజనంబు మరచిన

చక్కని ముఖ కమలంబును సదా నా మదిలో స్మరణ
లేకనే దుర్మదాంధ జనుల గోరి పరితాపములచే దగిలి
నొగిలి దుర్విషయ దురాశలను రోయలేక సతత
మపరాధియై చపల చిత్తుడైన

మానవతను దుర్లభ మనుచు నెంచి పరమానంద
మొందలేక, మద మత్సర కామ లోభ మోహములకు దాసుడై
మోస బోతి గాక, మొదటి కులజుడగుచు భువిని శూద్రుల

పనులు సల్పుచు నుంటినిగాక, నరాధములను చేరి సార
హీన మతములను సాధింప తారుమారు

సతులకై కొన్నాళ్ళాస్తికై సుతులకై కొన్నాళ్ళు ధన-
తతులకై తిరిగితినయ్య, త్యాగరాజాప్త! ఇటువంటి

సాధించెనే
రాగం : ఆరభి
తాళం : ఆది

సాధించెనే; ఓ మనసా!

బోధించిన సన్మార్గ వచనముల
బొంకు జేసి తా బట్టిన పట్టు

సమయానికి తగు మాటలాడెనె

దేవకి వసుదేవుల నేగించినటు

రంగేశుడు సద్గంగా జనకుడు
సంగీత సాంప్రదాయకుడు

గోపీ జన మనోరథ మొసంగ లేకనే
గేలియు జేసేవాడు

వనితల సదా సొక్క జేయుచును మ్రొక్క జేసె;
పరమాత్ముడదియు గాక - యశోద తనయుడంచు
ముదంబునను ముద్దు బెట్ట నవ్వుచుండు హరి

పరమ భక్తవత్సలుడు సుగుణ
పారావారున్ డాజన్మ మనఘుడీ కలి-
బాధల దీర్చువాడనుచు నే హృదాం-
బుజమున జూచుచుండగ

హరే రామచంద్ర! రఘు కులేశ!
మృదు సుభాష! శేష శయన!
పరనారీ సోదరా+అజ విరాజ తురగ!
రాజ రాజనుత! నిరామయాపఘన
సరసీరుహ దలాక్ష! యనుచు
వేడుకొన్న నన్ను తా బ్రోవకను

శ్రీ వేంకటేశ! సుప్రకాశ! సర్వోన్నత! సజ్జన-
మానస నికేతన! కనకాంబరధర! లసన్ మకుట

కుండల విరాజిత హరే! యనుచు నే పొగడగా
త్యాగరాజ గేయుడు మానవేంద్రు
డైన రామచంద్రుడు

సద్భక్తులనడత లిట్లనెనే
యమరికగా నా పూజ గొనెనే

(Sri Ayyangar says that the next part is a different stanza, contrary to popular singing)

అలుగ వద్దనెనే
విముఖులతో చేర బోకు మనెనే
వెత గలిగిన తాళు కొమ్మనెనే
దమశమాది - సుఖదాయకుడౌ శ్రీ
త్యాగరాజ నుతుడు చెంతరాకనే

కన కన రుచిరా
రాగం : వరాళి
తాళం : ఆది

కన కన రుచిరా; కనకవసన! నిన్ను

దిన దినమును మనసున - చనువున నిన్ను

పాలుగారు మోమున శ్రీ
యపార మహిమ దనరు నిన్ను

బాలార్కాభ సుచేల! మణిమయ
మాలాలంకృత కంధర! సర -
సిజాక్ష! వర కపోల! సురుచిర కిరీటధర!
సంతతంబు మనసారగ

సాపత్నిమాతయౌ సురుచిచే
కర్ణశూలమైన మాట వీనుల
చురుక్కన తాలక శ్రీహరిని ధ్యానించి
సుఖింపగ లేదా? యటు

మృగ మద లలామ! శుభ నిటల! వర
జటాయు మోక్షఫలద! పవమాన
సుతుడు నీదు మహిమ దెల్ప
సీత దెలిసి వలచి సొక్కలేదా+ఆ రీతి నిన్ను

కామించి ప్రేమ మీర కరముల నీదు
పాద కమలముల బట్టుకొను
వాడు సాక్షి, రామనామ రసికుడు
కైలాస సదనుడు సాక్షి,
మరియు నారద పరాశర శుక
శౌనక పురందర నగజా ధరజ
ముఖ్యులు సాక్షిగాద? సుందరేశ
సుఖ కలశాంబుధి వాస+ఆశ్రితులకే

సుఖాస్పద విముఖాంబుధర
పవనవిదేహ మానస విహారాప్త -

సురభూజమానిత గుణాంగ చిదా -
నంద! ఖగతురంగ! ధృత రథాంగ!
పరమ దయాకర కరుణారస
వరుణాలయ! భయాపహార! శ్రీ రఘుపతే!

కలకలమను ముఖ కళ గలిగిన సీత
కులుకుచు నోర కన్నులను జూచె నిన్ను

(Though the above stanza is listed in this position, some people sing it after 'పాలుగారు మోము..')

సతతము ప్రేమ పూరితుడగు త్యాగరాజ
నుత! ముఖజిత కుముదహిత వరద! నిన్ను

ఎందరో మహానుభావులు
రాగం : శ్రీ
తాళం : ఆది

ఎందరో మహానుభావులు అందరికీ వందనములు

చందురు వర్ణుని అంద చందమును
హృదయా+అరవిందమున జూచి బ్రహ్మానంద మనుభవించు వారెందరో

సామగాన లోల మనసిజ లావణ్య
ధన్య మూర్ధన్యులెందరో

మానస వనచరవర సంచారము నిలిపి
మూర్తిబాగుగ బొడగనే వారెందరో

సరగున పాదములకు స్వాంతమను
సరోజమును సమర్పణము జేయువారెందరో

పతితపావనుడనే పరాత్పరుని గురించి
పరమార్ధమగు నిజమార్గము తోను
బాడుచును సల్లాపముతో స్వరలయాది
రాగములను తెలియువారెందరో

హరిగుణ మణిమయ - సరములు గలమున
శోభిల్లు భక్తకోటు లిలలో
తెలివితో చెలిమితో గరుణ గల్గి
జగమెల్లను సుధా దృష్టిచే బ్రోచు వారెందరో

హొయలుమీర నడలు గల్గు సరసుని సదా
కనుల జూచుచును పులక శరీరులై
ఆనందపయోధి నిమగ్నులై
ముదంబునను యశము గలవారెందరో

పరమ భాగవత మౌనివర శశివిభాకర
సనకసనందన దిగీష సుర కింపురుష కనక కశిపు సుత
నారద తుంబురు పవనసూను బాలచంద్ర ధర శుక సరోజభవ
భూసురవరులు పరమ పావనులు ఘనులు శాశ్వతులు కమలభవ సుఖము

సదానుభవులు గాక

నీ మేను నామ వైభవంబులను నీ పరాక్రమ ధైర్య
ముల శాంత మానసము నీవుయను వచన సత్యమును రఘువర
నీయడ సద్భక్తియు జనించకను దుర్మతములను కల్లజేసి
నట్టి నీమది నెరింగి సంతసంబునను గుణ భజనానంద
కీర్తనము సేయువారెందరో

భాగవత రామాయణ గీతాది శృతి శాస్త్ర పురాణపు
మర్మములన్ శివాది షణ్మతముల ఘూఢములన్ ముప్పదిముక్కోటి
సురాంతరంగముల భావంబుల నెరిగి భావరాగ లయాది
సౌఖ్యముచే చిరాయువుల్ గలిగి నిరవధి సుఖాత్ములై
త్యాగరా జాప్తులైన వారెందరో

ప్రేమ ముప్పిరిగొను వేళ నామము దలచేవారు
రామభక్తుడైన త్యాగరాజ నుతుని నిజదాసులైన వారెందరో